క్లుప్తంగా

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠకు హాజరైన ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ: మండలకేంద్రంలో మంగళవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు కంచెల సతీష్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణాల నడుమ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, బీజేపీ నాయకులు తాండ్ర వినోద్‌రావు, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు, హిందూ తెలంగాణా ధర్మసేన కన్వీనర్ సుదర్శన్ ప్రసాద్ తివారి, బీజేపీ మండల కన్వీనర్ ఆపతి వెంకటరామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, మొక్కా బసవయ్య, దీవెల కృష్ణయ్య, రావుల గోపయ్య, గురుస్వామి, రఘుపతిరెడ్డి, నాగిరెడ్డి, బొడ్డు రామలక్ష్మన్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీల నియామకం

కల్లూరురూరల్: మండలంలో పంచాయతీల వారీగా ఇందిరమ్మ కమిటీల నియామకం చేపట్టారు. ఈ మేరకు మంగళవారం 31 గ్రామ పంచాయతీలకు గాను 20 గ్రామ పంచాయతీల కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కమిటీలో చైర్మన్‌గా పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ కన్వీనర్‌గా, మరో ఐదుగురు సభ్యులు వీరిలో ఇద్దరు స్వయం సహాయక సంఘ మహిళ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ నుంచి ఒకరు, బీసీ నుంచి ఒకరు, ఓసీ నుంచి మరొకరు మొత్తం ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కొణిజర్ల: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మండలంలోని మల్లుపల్లిలో కాంగ్రెస్ నాయకురాలు ధర్మసోత్ సౌందర్య అందజేశారు. మల్లుపల్లికి చెందిన చేకూరి సరోజినికి రూ.55 వేలు, ముద్దంగుల వీరయ్యకు రూ.24 వేల సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటేష్, రాంబాబు, బసువులు, చాందీ, ఝాన్సీ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

సరుకుల వితరణ




సరుకులు అందజేస్తున్న సంస్థ బాధ్యులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ఇందిరామ్మకాలనీకి చెందిన కుక్కల బాబు గొంతు క్యాన్సర్, ఆర్థిక సమస్యలతో బాధపడుతుండగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు జివి.రామన్, జి.వి రోషన్, ఆదూరి ప్రేమ్‌కుమార్, పొన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

తల్లాడ: ఈ నెల 20న హైదరాబాద్‌లో జరిగే ఐఎఫ్‌టీయూ విలీన మహాసభ పోస్టర్లను మంగళవారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో కార్మిక వర్గం దోపిడీకి గురవుతుందని, కార్మిక వర్గ వ్యతిరేక విధానాలు ముందుకొస్తున్నాయన్నారు. అందుకే ఐఎఫ్‌టీయూ టీయూసీఐలో విలీనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.శ్రీనువాసరావు, ఎస్.కె.లాల్‌మియా, పుల్లారావు, నాగులు, పిచ్చయ్య, శ్రీను, సైదా, వెంకటేశ్వర్లు, బాలాజీ, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న సత్యనారాయణ

మధిర: ముడుపల్లిలోని అసైన్డ్‌భూమిలో కొందరు నిర్మాణాలు చేపట్టి కోళ్ల ఫారాలు, గేదెల ఫాంలు ఏర్పాటు చేశారని, ఆ భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కొంతమంది అక్రమార్కులు అసైన్డ్ భూమిని లీజుకు కొని ప్లాట్లు చేసి అమ్మ జూపారన్నారు. కొద్ది దూరంలో ప్రభుత్వ స్కూల్ ఉందని, వర్షాల వల్ల ఆ గేదెల మేకల వ్యర్థాలకు దుర్వాసన రావడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

- అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ
- సత్తుపల్లి, కల్లూరు ప్రభుత్వాస్పత్రుల ఆకస్మిక తనిఖీ



సత్తుపల్లి టౌన్ : సీమాంక్ సెంటర్‌లో గర్భిణులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

సత్తుపల్లిటౌన్: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఆదేశించారు. సత్తుపల్లి ఏరియా ప్రభుత్వాస్పత్రి, గంగారం పీహెచ్‌సీలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వాస్పత్రిలోని ల్యాబ్‌లో రక్త పరీక్షల నిర్వహణ, ఓపీ విభాగం, డయాలసీస్ కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరాతీశారు. క్యాజువాలీటీ, డ్రగ్‌స్టోర్‌లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. వార్డుల్లోకి వెళ్లి రోగులతో అందుతున్న సేవలపై ఆరా తీశారు. సీమాంక్ సెంటర్‌లో కాన్పుల కోసం వచ్చిన గర్భిణీలతో మాట్లాడారు. ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. అనంతరం రూ.35 కోట్లతో నిర్మిస్తున్న నూతన 100 పడకల ఆస్పత్రి భవనం పనులను పర్యావేక్షించారు. అదే విధంగా గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ టి.సీతారాం, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేష్ నారాయణ్, వైద్యులు ప్రణయ్, జయలక్ష్మి, రాజేష్, సాంబశివరావు, సాత్విక్, నారాయణమ్మ, ప్రేమలత, గ్రీష్మా, పృథ్వీ, హెచ్ఎస్ హైమావతి పాల్గొన్నారు.

కల్లూరురూరల్: ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసేవలు అందించాలని జిల్లా అడిషినల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశించారు. కల్లూరులోని ప్రభుతాస్పత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్యకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు



ఉద్యోగులకు సూచనలిస్తున్న శ్రీజ

వేంసూరు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భీమవరంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్‌కుమార్, ఏపీఎం శ్రీనివాసరావు, మహిళా సమాఖ్య సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

పీఓఎస్ మిషన్‌తో విక్రయాలు చేపట్టాలి



అప్‌డేషన్ కార్యక్రమంలో ఏడీఏ, ఏఓ

తల్లాడ: ప్రతీ డీలరు పీఓఎస్ మిషన్ (ఎరువుల విక్రయాలు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసే మిషన్)తోనే విక్రయాలు జరపాలని సత్తుపల్లి ఏడీఏ వి.శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలకేంద్రంలోని రైతువేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ, క్రిబ్‌కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో పీఓఎస్ మిషన్ లైసెన్స్ వివరాలను అప్‌డేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి, మధిర డివిజన్లలో ఎరువులు విక్రయాలు జరిపే వారి పీఓఎస్ మిషన్ వివరాలను అప్‌డేషన్ చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏడీఏ సంచాలకులు వి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... పీఓఎస్ మిషన్‌తో విక్రయాలు జరిపే ప్రతీ డీలర్ అప్‌డేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎండి.తాజుద్దీన్, క్రిబ్‌కో సీనియర్ మేనేజర్ ఎస్.మునిరెడ్డి, వి.నాగరాజు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేపడితే చర్యలు



కందకాలు తవ్వుతున్న జేసీబీ

ముదిగొండ: మండలపరిధిలోని గంధసిరి, పెద్ద మండవల వద్ద మున్నేరుల నుంచి ఇసుక అక్రమ రవాణా చేపట్టడంతో మంగళవారం రెవెన్యూ, పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో జేసీబీ ద్వారా కందకాలు తవ్వించారు. ఇటీవల మున్నేరు నుంచి ఇసుక అక్రమ రవాణా జరగడంతో దాడులు నిర్వహించి పట్టుబడిన ఇసుక ట్రాక్టర్‌ల సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. అయినా అక్రమం ఆగకపోవడంతో తహసీల్దర్ సునీత, ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో కందకాలు తవ్వించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేపట్టరాదని హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: కట్లేరు ఇసుక రేవుల నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పి.వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రస్తుతం ఇసుక అక్రమ రవాణాపై పూర్తి నిషేదం ఉందని, అనుమతులు లేకుండా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎలాంటి కూపన్లు కూడా అనుమతుల కింద పరిగణలోకి రావని, ఎవరైనా ఇసుక రవాణాతో పట్టుబడితే కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు.

మోదీ నేతృత్వంలో దేశం ముందంజ



సభ్యత్వ నమోదు చేయిస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాలలో ముందుందని, దేశ హితం కోసం ప్రతీ ఒక్కరు పార్టీలో చేరి బలపర్చాలని పార్టీ నాయకులు వినోదరావు, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. మంగళవారం సత్తుపల్లిలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్ర, నాయుడు రాఘవరావు, పాలకొల్లు శ్రీనివాసరావు, ఆచంట నాగస్వామి, రహ్మతుల్లా, వసంతరావు, నాగరాజు, శివ, విజయ్, గణేష్, కార్తీక్ ఉన్నారు.

విద్యార్థినికి సన్మానం..

తల్లాడ: మండలకేంద్రానికి చెందిన అక్ష శ్రీ వల్లీ వరంగల్ మెడికల్ కళాశాల నందు సీటు సాధించగా పార్టీ నాయకులు నంబూరి రామలింగేశ్వర్‌రావు, తాండ్ర వినోద్‌రావు, హిందూ ధర్మసేన తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ సుదర్శన్ ప్రసాద్ తివారి శ్రీ వల్లీని సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, చల్లా నాగులు, నాగేశ్వరరావు, సుధాకర్, కృష్ణారావు పాల్గొన్నారు.

సంఘటితంతోనే హక్కుల సాధన

కారేపల్లి: సంఘటితంతోనే హక్కులు సాధించుకోవచ్చని గౌడ సంఘం నాయకులు తాళ్లూరి చంద్రయ్య అన్నారు. మంగళవారం కారేపల్లిలో కసగాని నవాబు–లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస్ కుల సంఘానికి రూ.20 వేలు విలువ చేసే వంట పాత్రలను వితరణగా అందజేశారు. సంఘంలో సభ్యులు ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతను అందించాలని కోరారు. పాసిన్ని నాగేశ్వరరావు, గడ్డమీది రామారావు, మామిళ్ల శ్రీనివాసరావు, తాళ్లూరి శ్రీను, గాదె ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



పాత్రలు అందజేస్తున్న సంఘం నాయకులు

సన్మానం..



నాగరాజును సన్మానిస్తున్న గ్రామస్తులు

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురంలో ఉపాధ్యాయ పోస్టులు సాధించిన వారిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఐనాల భరత్, ఇనపనూరి ఉపేందర్, కొత్తపల్లి శివప్రసాద్, కంభంపాటి నవ్య, పూర్ణకంటి రాణిలను షేక్ లతీఫ్ ఆధ్వరంలో శాలువాలతో సత్కరించారు. అలాగే మునలిమడుగు గ్రామంలో కొమ్మిగిరి నాగరాజును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మట్టూరి కోటేశ్వరరావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, ఐనాల కనకరత్నం, మట్టూరి సత్యనారాయణ, నారపోగు కిరణ్‌కుమార్, కోటి, మురళి, అశోక్, రేణుక, సురేష్, సహదేవ్, అనూష తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయాలి



సత్తుపల్లి: మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం

సత్తుపల్లి: ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామనటం సమంజసం కాదని గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం కోరారు. సత్తుపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఎం.రమేష్, ఎం.పాండు రంగారావు, సర్వేశ్వరరావు, వెంకట్రావ్, రమేష్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా కమిటీలు ఏర్పాటు..

ఎర్రుపాలెం: గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని భీమవరం గ్రామంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా ఇళ్ల మంజూరుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారికి వచ్చేలా చూడాలన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో సభ్యులను అన్ని రాజకీయ పార్టీల నుంచి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు బండి రమేష్, కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, హనుమంతురావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, సగుర్తి సంజీవరావు, ఇమెలమ్మ, జార్జి టెన్నిసన్, షేక్ నాగుల మీరా, రామిశెట్టి సురేష్, షేక్ లాలా, మేడగాని తిరుపతిరావు, తదితరులున్నారు.

ఇందిరమ్మ కమిటీలు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధం

కారేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ కమిటీలు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని, ఏజెన్సీ చట్టాలను ధిక్కరిస్తే చూస్తూ ఊరుకోమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు బొర్రా స్వామి, తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ పొదెం రామ్మూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఏజెన్సీ పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ బాధ్యత పిసా చట్టం గ్రామ సభల ద్వారానే జరగాలని, ఏజెన్సీలో పూర్తి హక్కులు పిసా గ్రామ సభలకే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు తాటి రామారావు, పులసం భద్రం, పాడుగు హరీష్, ముక్తి కోటేష్, వెంకటేశ్వర్లు, బొర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు



కారేపల్లి: మాట్లాడుతున్న నాయకులు

క్రీడాజ్యోతికి స్వాగతం



స్వాగతం పలుకుతున్న అధికారులు

కొణిజర్ల: సీఎం కప్ పేరుతో నిర్వహిస్తున్న క్రీడా జ్యోతి ర్యాలీ కొణిజర్ల చేరగ మంగళవారం ఘనంగా స్వాగతం పలికారు. డీవైఎస్ఓ తుంబూరి సునీల్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న క్రీడా జ్యోతి ర్యాలీకి తహసీల్దార్ తఫజల్ హుస్సేన్, ఎంపీడీఓ ఏ రోజారాణి , ఎస్ఐ గుగులోత్ సూరజ్ స్వాగతం పలికారు. కొణిజర్ల పోలీస్ స్టేషన్ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఏపీఓ ఆమ్మాజాన్, ఈసీ సునీల్, వివిధ పాఠశాలల పీడీలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మనీషాను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

వైరా: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయని లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. గుంటూరులో జరిగే సౌత్ నేషనల్ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీలకు ఎంపికైన మడిపల్లి మనీషాకు మంగళవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు చొరవతో రూ. 20 వేలు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, ప్రసాద్ దంపతులు రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. క్లబ్ బాధ్యులు అబ్బూరి రేమస్, మరికంటి రాంగోపాల్, లగడపాటి ప్రభాకర్‌రావు, ఉంద్రూ శ్యాంబాబు, పెనుగొండ ఉపేందర్‌రావు, చింతోజు నాగేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, చెరుకూరి శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, నారాయణరావు, రంగా సత్యనారాయణ, గద్దె నీరజ, మడిపల్లి కృష్ణ పాల్గొన్నారు.

హామీలు వెంటనే అమలు చేయాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

వైరారూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరుగ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని కొండకొడిమ, గన్నవరం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పార్టీ గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. సుధాకర్, శీలం వెంకటరెడ్డి, దొంతెబోయిన గంటమ్మ పాల్గొన్నారు.

కొనుగోళ్లకు పరిశీలకుల నియామకం

కల్లూరురూరల్: ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మండల స్థాయిలో పరిశీలకులను నియమించింది. కల్లూరు మండలంలో ధాన్యం సేకరణ కోసం గాను 29 కేంద్రాలను ఏర్పాటు చేయగా కొనుగోళ్లకు సంబంధించి పరిశీలకులుగా నియమించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శేషగిరిరావు

చింతకాని: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగులవంచ సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ సొసైటీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు, డైరెక్టర్లు వంకాయలపాటి లచ్చయ్య, ఆళ్ల శ్రీనివాసరావు, నాదెండ్ల వెంకటరత్నం, యల్లంపల్లి నాగేశ్వరరావు, పర్సగాని లక్ష్మణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

కారేపల్లి: కారేపల్లిలోని ప్రముఖ శ్రీపెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి సహకరించాలని, గత ఆలయ నిర్వాహకులు అమ్మవారి అలంకరణ ఆభరణాలను తిరిగి అప్పగించాలని ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ, కమిటీ సభ్యులు విన్నవించారు. మంగళవారం కారేపల్లి శ్రీపెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నూతన కమిటీ ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా, నేటికి గత నిర్వాహకులు అమ్మవారి ఆభరణాలు, రూ.లక్ష విలువ చేసే ఆలయ మైక్ సౌండ్ సిస్టంను అప్పగించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చందాదారుల వివరాలు తెలియజేయట్లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పేర్ని వెంకటేశ్వర్లు, తురక రవి, చింతల సంపత్, బోళ్ల కొమరయ్య, తురక సాంబ, రాంబాబు, గంగరబోయిన విక్రమ్, పెద్దమ్మ పుల్లయ్య, తురక కోటేశ్వరరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పైపుల లీకేజీలు లేకుండా చర్యలు



ముదిగొండ: మాట్లాడుతున్న విజయరాజు

ముదిగొండ: ప్రతీ గ్రామంలో పంపు ఆపరేటర్లు మంచినీటి పైపులు లీకు కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఏఈ విజయరాజులు అన్నారు. ముదిగొండలోని రైతు వేదికలో మంగళవారం మండలంలోని పంచాయతీల పంపు ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటి నల్లా కనెక్షన్‌ల సరఫరా నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీత, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఎంపీఓ వాల్మీకి కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని మల్లవరం రైతువేదికలో తాగునీటి సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని మిషన్ భగీరథ డీఈ జయలక్ష్మీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యుత్ మోటార్లు, విద్యుత్ బోర్డులపై తగు సూచనలు చేశారు. ఈ నెల 18 వరకు శిక్షణ జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిందు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కాకర్లపల్లి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యాన పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీకాలు వేసి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, ఎల్ఎస్ఏ చైతన్య, వీఏ పృథ్వీ, మల్లికార్జున్ రావు, గోపాలమిత్రలు, రవి, సైదులు, రామకృష్ణ, విజయ్ పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు



సత్తుపల్లిటౌన్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సత్తుపల్లిటౌన్: మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతి వేడుకలను సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం యాకోబు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు



ముదిగొండలో..

ముదిగొండ: ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అబ్దుల్‌కలాం విగ్రహానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెచ్ఎం కంభంపాటి శాంతికుమారి, అధ్యాపకులు గురవయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, రమణ, శంకర్, దుర్గామల్లేశ్వరి, లావణ్య, సునీత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.